కోటిలింగశతకము

[illegible]

[illegible]

వెంకటకృష్ణరాయకవిచే

[illegible]

1913

0-2-0

శ్రీ

కోటిలింగశతకము.

ఇది

శ్రీ ఆంజనేయ చరణారవింద సేవాభిరతుండును, యల్లమంచిపురవాసుండును,

కాశ్యపగోత్ర పవిత్రుండునునగు,

పాపరాజు వెంకటాద్రియు నైదవకుమారుండు

వెంకటకృష్ణరాయశాస్త్రిచే

రచియింపఁబడి

బ్ర॥ కాశినాధుని వీరమల్లయ్యగారిచేఁ

పరిష్కరింపఁబడి

ఏలూరు

మంజువాణీ ముద్రాక్షరశాలయందు ముద్రించి

ప్రచురింపఁబడియె.

1913.

దీని వెల 0-2-0 లు.

శ్రీరస్తు.

కోటిలింగశతకము

సీ. శ్రీగిరిజానాథ శిష్టబృందసనాథ వర సుగుణాంభోధి వందనంబు
సజ్జనావనకల్ప సానుజనావన వాంఛిత ఫలదాయ వందనంబు
భుజగ భూషణశివ భూరిముదావహ వందితాఖిలలోక వందనంబు
నందివాహన సదా నందిత హృత్పంకజ వాసవవందిత వందనంబు

గీ. తరణిశశిశిఖి నేత్ర గిరిస్యందన చరిత । త్రిపురసంహార మౌని హృద్దీపధామ
సాగరనిషంగ వేదాంత సారమూర్తి । క్రూరరిపుభంగ యెలమంద కోటిలింగ. 1

సీ. సర్వకార్యములెల్ల సమకూరు గణపతి శతకోటినమస్సులు శరణుశరణు
సర్వవిద్యలు తాను శారదాకన్యకు శతకోటి వినయంబు శరణుశరణు
సర్వంబునిర్మించు శతపత్రశాయికి శతకోటిసేవలు శరణుశరణు
సర్వంబు తానయౌ సజ్జన వరునకు శతకోటి దండముల్ శరణుశరణు

గీ. శరణు భూదేవి శ్రీదేవి శరణుశరణు । శరణు పండితకవులకు శరణుశరణు
శరణు మద్గురుస్వామికి శరణుశరణు । క్రూరరిపుభంగ యెలమంద కోటిలింగ. 2

సీ. ఆశుకవిత్వంబు నమితంబుగానల్లి గంటలోకావ్యముల్ గలుగజేయు
శతఘంట కవనంబు సభలందు రచియించి వెయినూట పదునారు వెలలుచేయు
అష్టావధానంబు నతిచిత్రముగజెప్పి పసిడిగంటలగాంచె పాటిగాను
నేత్రావధానంబు నెరుగజేసియు చాలకుండిన కవులనికొనిరి బిరుదు

గీ. అట్టి మద్గురున్ కొప్పర వంశమందు । వెలసె వెంకటసుబ్బయ వెంకటరమ
ణాఖ్యుల మదిదలంచి మోదావహముగ । సీసశతకంబుజెప్పెద చిత్తగింపు
క్రూరరిపుభంగ యెలమంద కోటిలింగ. 3

సీ. పాపరాట్కులదుగ్ధ పాథోధినుదయించె లలిచంద్రుడనగ నాలక్ష్మణాఖ్య
డమ్మకర్ర వెంకమ్మయతివల పెండ్లాడిపుత్రులగని యెనుధాత్రియందు
అబ్జనాభునిబోలు నగ్రజతనయుండు సుబ్బరాజను ధీరసూరవరుడు
శశికాంతిగలమేని చాయతో వెంకయ్య ద్విజభక్తకులజుండు విజయమొప్ప

గీ. పరమభక్తుడు సుజనుడు పాపరాజు। కృష్ణవరసుధీరుడగు శ్రీకృష్ణమూర్తి
మాటగలవాడు కోటయ మదనవైరి। క్రూరరిపు భంగయెలమంద కోటిలింగ.

సీ. కాశ్యపగోత్ర సంభాశసుధీరుండు వెంక యాహ్వయుఁడైన వెన్నుఁడనఁగ
భద్రమాంబను తాను భార్యగావరియుంచి పంచపుత్రులఁగనె పట్టభద్రు
రజతాద్రి ధరుడన రామయసుజనుండు నాదిశేషుండు నాహనుమయాఖ్యు
కమలసంభవుడన కాళిదాసుండను లక్ష్మణశూరుఁడు లక్ష్మణాఖ్యు

గీ. కృష్ణసేవాధురంధరు కృష్ణమూర్తి। కృతిగ శతకంబు గూర్చెను కృపనుజూడు
మదనమర్దన కావవేమమ్మునిపుడు। కూ౧. 5

సీ కాళిదాసత్రయ కావ్యముల్ వినలేదుమనుసంభవంబన్న మాటనెరుగ
అమరత్రయంబు నే యనలేదువినలేను వసుచరిత్రమునందు రసమునెరుగ
భారతకథయందు భ్రమలేదు వినలేదు భాగవతమ్మున బరసమెరుగ
రామాయణంబు నేరనలేదు వినలేదు వ్యాకరణంబు సుంతైన నెఱుగ.

గీ. గనుక శతకంబునందున గఠినమైన। శబ్దములు లేకయుండును శరణమంటి
ఇట్టిమూర్ఖుని చేపట్టువిడవ వలదు। కూ౧ 6

సీ. రాతిలోరత్నంబు రాణించునారీతి పుష్పంబులోసుధ పుట్టురీతి
కనురెప్పలును రెండు కలసియుండినరీతి నీటిలోమత్స్యముల్ నిల్చురీతి
కామంబు క్రోధంబు గమకించునారీతి గంధంబు మేనున గలయురీతి
నీడయందు హరిగముల్ మెలసియుండినరీతి చుక్కలన్ చంద్రుండు చూచురీతి

గీ. భువినిభూసురకులములో బుట్టినేను। నీదుచిద్రూపమనమందు నిల్పిసుజన
భజనసేయుచనుంటిని భద్రముగను। కూ౧. 7

సీ. జతగల్గియుండేటి చక్రవాకమురీతి పొదలందు బెబ్బులుల్ పొదగురీతి
మేఘంబులోగల్గు మెరుపుతీగెలరీతి కూజాలనీరుండు కుదురురీతి
దధిమీగడలురెండు దగిలియుండెడురీతి కాటుకరెప్పల కలయురీతి
వానలోవడగండ్లు వాసిగాపడురీతి గంటలోనాదంబు గలుగురీతి

గీ. రేయిబవలును నాయాత్మ లేశమైన। నీదురూపును ఛాయక నిక్కముగను
దలచు చుండెద ననుగావు దాసపోష। కూ౧. 8

సీ. నీరూపు కనకధారు నీతలంబెల్ల గానున్నఁ బుట్టువు వేఱయున్నె భువిని
నీరూపమే కదా నిగమాగమములున్న కాలంబె జ్ఞానంబు కలదె భువిని
నీరూపమే కదా నిఖిలమ్ము భువిలోన కాకుంటె ఐశ్వర్యంబు కలదె భువిని
నీరూపమే కదా సెత్తినింద్రజాలంబు కాకుంటె చిత్రంబు కలదె భువిని

గీ. అట్టిబ్రహ్మంబు నీవె నాయాత్మలోన । మొలసి షట్చక్రములపైని మేడలోన
తాండవము నాడుచుంటివి దలచిచూడ । కూ॥ 9

సీ. నీమహత్వంబుచే నిర్మింపబడినట్టి తనుగంధ్రముహిమంబు తెలుపవశమె
నీమహత్వంబుచే నిర్మింపబడినట్టి సీతాగ్ని మహిమంబు జెప్పనగునె
నీమహత్వంబుచే నిర్మింపబడినట్టి వాయువుమహిమంబు వశమె చెప్ప
నీమహత్వంబుచే నిర్మింపబడినట్టి పతిపతిమహిమంబు వెతుకతగునె

గీ. ఇట్టి మహిమంబుగల్పించి యిలనునీవు । జీవులను జీవహింసలు జేయుమనుచు
మాయగల్పింప దగునయ్య మదనదమన । కూ॥ 10

సీ. దట్టంబుశకటంబు గుట్టందు నివసించు పశుసంఖ్య జనసంఖ్య వశమె చెప్ప
మేళముల్ తాళముల్ మించుచుండు నాచోటు నూతులచిత్రంబు నుడవరాదు
నిల్చుండు నచ్చోట నీలంపు దట్టముల్ డేరాలసొగసును దెలుపరాదు
శంభులింగని చెలువ్వ సరిమించునచ్చోట పాలుపొందు విభవంబు పొగడరాదు

గీ. అమితచిత్రంబు నందంబు నచటగలదు । నాకువర్ణింప తరమౌనె నవ్యచరిత
కరుణననుగావు నిజమీవు కన్నతండ్రి । కూ॥ 11

సీ. అన్నప్రదానంబు హాయిగా జేయుచు నీసన్నిధినిభక్తి నిల్పియుండె
కానని వెరువక కామలోపము బాసి నీసన్నిధినిభక్తి నిల్పియుండె
ఏపొద్దునినునమ్మి యెడబాసియాశలు నీసన్నిధినిభక్తి నిల్పియుండె
పంచాక్షరీమంత్ర పఠనసేయగబూని నీసన్నిధినిభక్తి నిల్పియుండె

గీ. అట్టి గబ్బిడి కోటయ నాదరించి । ఎట్లుబ్రోచితో నన్నట్టు లెన్నుమయ్య
కల్లగాదయ్య కోటయ్య గావవయ్య । కూ॥ 12

సీ. రంకులరాటముల్ పాంకంబుగానుండు వీధులచిత్రంబు వినగ రాదు
శంఖముల్ శబ్దముల్ బింకంబుగానుండు పానీసుఘాటుకు పొగడరాదు
మద్దెళ్ళమోతలు ముద్దుగావినుపించు లింగధారులభక్తి రంగుమీరు
ప్రబలంబుగానుండు ప్రభకేతనంబులు తోరణాలసొగసును దెలుపరాదు

గీ. అమిత మహనీయగుణధైర్య యమితశౌర్య! అయ్యవినవయ్య కనవయ్య యతివిచిత్ర
మనిరి సొగసైన గిరియని యందముగను! క్రూ. 13

సీ. బలధైర్యములపెంపు నలగాంచు వినసొంపు కవిగాయకశ్రేణి గానరసము
ఘటచిత్రములపెంపు గనుపించు వికసించు పద్మముల్ చెర్వులో సరిధవిల్లు
కల్పశాఖలపెంపు గనసొంపు వెలపెంపు కోమట్ల బేరముల్ కొమరలేరు
నందివాహనపెంపు నలసొంపు యనగంపు మల్లెపూవులసొంపు మదినినింపు

గీ. మూడులోకంబులందున మోదమొంద! సత్యలోకంబదైనను సాటియగునె
నీవునివసించు తిప్పను నిక్క-ముగను! క్రూ. 14

సీ. దానధర్మము చేసి దరినిజేరుదమన్న ద్రవ్యమించుక లేదు తలచిచూడ
తీర్థయాత్రల నెల్ల దిరిగి చూచుదమన్న తనుశక్తి దప్పెను దలచిచూడ
తపమొనరించి నీదరిని జేరుదమన్న మనసునిల్వదు నాకు మదినిజూడ
కామమోహముబాసి కడతేరుదామన్న వనితాదిభోగము ల్వదలలేదు

గీ. గానశివలింగ శిఖరంగ ఘనముగాను! పూర్వపాపంబు హరియించు పురుషుడీవె
సకలవైభవ సుఖమిమ్ము సముచితముగ! క్రూ. 15

సీ. త్రిపురసంహరవాదు దేశసంచారంబు నేజన్మకర్మంబొ యెరుగనైతి
మదనమర్దననాదు సదనంబువదలుటే యేజన్మకర్మంబొ యెరుగనైతి
దుష్టశిక్షణనాది నష్టజాతికమయ్యె యేజన్మకర్మంబొ యెరుగనయితి
సాధురక్షణనాకు సంపదెంతయునులే దేజన్మకర్మంబొ యెరుగనయితి

గీ. కనకదానంబు సేయంగకానవైతి । దైవపూజలు సేయంగదలపనైతి
నీదుసేవలుసేయుదు నిక్క-ముగను । కూ౯. 16

సీ. ఎన్ని చిత్రములైన కన్నులారగ గంటి నీ చిత్రమునకు సాటి నెరుగనైతి
ఎన్ని భోగములైన సన్నుతించితిగాని యీభోగమునకు సాటెరుగనైతి
ఎన్ని మార్గములైన కన్న నేమందురా యీమార్గమునకు సాటెరుగనైతి
ఎన్ని నీమములైన వన్నెమీరగ జూతు నీనీమమునకు సాటియెరుగనైతి.

గీ. వాసకైలాస మీసాలవాసిమెరసి । దేవసురలోకసురలంత నీదె వెలుగు
అనుచు భక్తిగ పూజించె నసురవైరి । కూ౹. 17

సీ. తల్లిగర్భమునందు దశమాసములు నిల్చి మలమూత్రములయంద మెలగినాను
భూమిలో జన్మించి బుడుతనై కొన్నాళ్లు జోలపాడగ తల్లి జూచినాను
యౌవనదశరాగ నమితకామము మించి వారకాంతల జూచి వలచినాను
కౌమారదశయందు కలుగు కారణమేమొ తెలియక శరణంచు దెల్పినాను.

గీ. ముదిమిదశయందు నే నేమిః దలలేనో । బాలయౌవన కౌమారబలమునందె
నిన్ను జూడగ వేడితి కన్నతండ్రి । కూ౹. 18

సీ. మానవజన్మెత్తి మనుజసంఘము నెల్ల మతిహీనమార్గముల్ మానరైరి
నీచవృత్తులయందు నించుకైననుమతి బాయక భ్రమచేత బాపులైరి
విత్తంబు నాశచే వినకూడనటువంటి వాచాదిదోషంబు వాదులైరి
దైవభక్తుల మారిదామ భక్తులమంచు మత్తు సారాదాగి మతిని చెడిరి.

గీ. చెడినవారిని జూచియు వడిసి నేను । రేయి బవలును నీపాద రేణులందు
శిరము నిల్పియు పూజింతు స్వీకరింపు । కూ౹. 19

సీ. పుట్టుటనొకచోట గిట్టుటనొకచోట మాయ తెలియరాదు మదనవైరి
సుఖమొందు నొకచోట శోకంబునొకచోట మాయ తెలియరాదు మదనవైరి
శయనించునొకచోట సాపడునొకచోట మాయ తెలియరాదు మదనవైరి
గురియుంచెనొకచోట గుణముండెనొకచోట మాయ దెలియరాదు మదనవైరి

గీ ఎటుల నీమాయ తెలియ దిం కేమనందు । కర్మచే బుద్ధి నడచునో కానరాదు
ఏదియైనను భారంబు నీదె సుమ్మి । కూ౹. 20

సీ. జన్మంబుకర్మంబు జతగూడియుండును కర్మజన్మయులేని గతియుగలదె
స్థూలంబు సూక్ష్మంబు తులతూగునొకచోట స్థూలసూక్ష్మములేని నాటిగలదె
అన్నంబుప్రాణంబు ఆనందమైయిల ప్రాణబోనములేని పలుకుగలదె
విజయంబునజయంబు విఱ్ఱవీగుచునుండు విజయాజయములేని విద్యగలదె

గీ. ఇట్లు సృష్టించి జీవుల ఈశనీవు । బ్రతుకుమనిచెప్ప జనులెల్ల బాపకృతుల
నభ్యసించియు కనలేరు నబ్జభవుని । కూ౯. 21

సీ. వనములనివసించి పవనంబుబక్షించి యెండవానలకోర్చి చండిరుషులు
నిండుగాచిదూర్పు నండగామనమందు నిల్చినీదరిచేరె నిద్రమరచి
కానలనివసించి కందమూలమమిర్చిగ శక్తిలేకేయేను శరణమంటి
నిష్ఠురోక్తులుగావు దుష్టశిక్షణనాదు కష్టమేజెప్పితో కన్నతండ్రి

గీ. దానధర్మము తపములు దలచిసేయ । శక్తిలేకేనువేడితి శాశ్వతముగ
తప్పుగానెంచవలదయ్యా దాసపోష । కూ౯. 22

సీ. రూపవంతులమంచు రూఢిగావచియించు వారలసౌందర్య వలపులేల
ధనవంతులమటంచు దాక్షిణ్యములులేక మదమత్సరములచే మరగులేల
సత్యవంతులమంచు సరసులదూరుచు జూదగాండ్రైనుగూడు సోకులేల
తపసులమనిజడల్ దాల్చిసిద్ధులదూరి మోహంబులోమున్గి మురియులేల

గీ. ఎన్నిమాయలబన్నిన నేమిఫలము । నిన్నుగొల్వనిమనుజుండు నిందితుండు
గాక సంసారకూపంబు గడవగలడె । కూ౯. 23

సీ. సత్కథవినివిని చప్పట్లుగొట్టుచు ముక్తిజెందితిమని మురియువారు
ముసిముసినవ్వుచే మూటకట్టినడబ్బు దానధర్మములేక దాచువారు
విత్తంబునార్జించి విఱ్ఱవీగుచునుండి చోరులపాల్సేయు శోభవారు
వారకాంతలజూచి వలపులోపలజిక్కి దుష్టరోగంబుచే గూలువారు

గీ. బలిమిగలవారు నిష్టచే బరగువారు । దుష్టులగువారు భ్రష్టులై దూగువారు
ఎన్నిజన్మలనీరూప మెఱుగగలరె । కూ౯. 24

సీ. తల్లిదండ్రుల యందు దాక్షిణ్యములు లేక భార్య చెప్పినయట్లు బలుకువారు
యతివల వెనకేసి యన్నల మారుచు వీధులబడి రోయ వి సెడువారు
అనవరతము రంకుటతివలతో గూడి రతిమోహముల మున్గి గతుకువారు
సత్యవంతుల జూచి సభలందు నికిలించి ముండమోపుల గాంచి మురియువారు

గీ. మాయమాటల గల్పించు మాటవారు। కన్నములు వేసి కనకంబు గొన్నవారు
నిన్ను జూడగ నోచరే నిక్కముగను। కృ. 25

సీ. కాలమానము వృధా గడుపుదు నీరూపు కాసంత తెలియని కల్మషుండు
ఇహపరసాధనం బించుకైనను లేని పరిహాసవాక్యము ల్పలుకువాడు
ధనకాంక్ష మోహాన తనపుత్రి నమ్ముచు నీతివాక్యము బల్కి నిష్ఠపరుడు
బలహీనమై తాను చారుచోక్తులు బల్కి తోచక తిరిగెడి దుష్టమతులు

గీ. పొట్టకూటికి లేకేను పొరుగునిండ్లు। సేవ సేయుచు శ్రీసత్యభామ మరసి
అధముడను గాక సిద్ధుండె యాదిదేవ। కృ. 26

సీ. కలియుగ సత్యంబు కనరాదు వినరాదు వేదపాఠక నింద వేడుకయ్యె
పొట్టగోసిన విద్య పొలఁడదు దొలఁడదు పండితదూషణ పాటికెక్కె
లక్షణగానంబు లనలేరు వినలేరు కవినిందలను చాల గణుతికెక్కె
బ్రహ్మజాతిని నింద బరచిరి గరచిరి హీనజాతుల నిష్ట యింపుగగ్గె

గీ. ఔరసత్యంబు నిట్టుల నల్లెనయ్యా। కల్లగాదయ్యా వినవయ్యా కావవయ్యా
నరకములు బాపి నన్నేలు నమ్మినాను। కృ. 27

సీ. దశకంఠు తమ్ముని దశరథ తనయుండు శరణన్న కావడే శాంతముగను
మత్తులో గజరాజు మకరిచే జిక్కిన చక్రంబు బంపడే చక్రధరుడు
తండ్రిచే ప్రహ్లాదు తహతహపడుచుండ నరసింహరూపమై యరుగలేదె
మణిమంతు నూనుని మాధవు శిక్షింప పార్థుండు నిల్పడే పంతమపుడు

గీ. నన్ను నట్లు నీవిప్పుడు నమ్మకముగ। సాంద్రరూపంబు జూపియు నింద్రపదవి
నియ్యగోరుచునుంటిని నిక్కమిదియె। కృ. 28

సీ. నీపాదతీర్థంబు నిర్మలభక్తితో శిరసావహించని శిరము శిరమె
నీరూపుకాసంత నిల్పిజూడగలేక కమలాకృతినిగన్న కనులుకనులె
నీకీర్తనలుబాడ నేర్పుతోవినకుండు కర్ణసౌందర్యంపుఘనముఘనమె
నీరుచిగానక నిష్ప్రయోజనరస స్వీకృతంబగునట్టి జిహ్వజిహ్వె

గీ. ఎన్నివిధములనేనిన్ను సన్నుతింప । వరముదయచేయవేమందు వాదమేమి
తెలియజెప్పగవేడితి తేటగాను । కూ. 29

సీ. ఒకసారి నీనామ ఓంకారబీజంబు పఠియించనిల్చునే పాతకములు
ఒకసారినీశంఖ మొప్పుగా పూరించ నిలుచునే రోగముల్ కలుషదూర
ఒకసారినీపూజ నొనరుగా జేసిన నజ్ఞానముండునే యద్రిభద్ర
ఒకసారి నీదుమృదూక్తిముద్దులువిన్న లోభత్వముండునే లోకపూజ్య

గీ. వాదములుజేసి దుర్గంధ వాసనలను । జూచిపాపము పాలయ్యె చోరజనుల
పరమపావనజ్ఞానంబు పాలుజేయు । కూ. 30

సీ. వరికియాధారంబు వానగావలెగదా క్షీరమాధారంబు శిశువుకెపుడు
పణతికాధారంబు భర్తకావలెగదా ధనమువాధారంబు దాతకెపుడు
ముక్తికాధారంబు మూలమంత్రముగదా పగతువాధారంబు వాడికత్తి
సంతకాధారంబు సరకులపసగదా విద్యయాధారంబు విజయమునకు

గీ. తామువారు నాధారంబుతండ్రివనుచు । నమ్మిగొల్చుచునుంటిని నాగభూష
విశ్వపోషణ వరమిమ్ము వేడుచుంటి । కూ. 31

సీ. కులధర్మములువీడి కొప్పుబెట్టుటమాని వేళ్లుత్రుప్పుమూడిచెడి వింతవారు
పతిమాటకెదిరించి పంచవీథులుజూచి వింతగాండ్రనుబిల్చు వింతవారు
తల్లిదండ్రులయందు తామసంబునుజూపి విద్యావిహీనంబు వింతవారు
అత్తమామలతోటి యన్నంబువండించి పొరిగిండ్లుపట్టుక పొర్లువారు

గీ. గానలోకంబునందున గానరాదు । సత్యమెకరాడవర్థిల్లె చంద్రమౌళి
నీతిదెల్పంగజేయవే నెలతలకును । కూ. 32

సీ. శ్రీశైలగిరియందు సిద్ధిగానివసించి యెంతమందికో ముక్తి నిచ్చినావు
కాసికాపురియందు వాసిగానివసించి యెంతమందికో ముక్తి నిచ్చినావు
రామేశ్వరమునందు రాణించనివసించి ఎంతమందికో ముక్తి నిచ్చినావు
కాళహస్తినినీవు కలకాలముండియు ఎంతమందికో ముక్తి నిచ్చినావు

గీ. ఔరనీమహాత్వంబెన్న నగునెనాకు । శారదాపతికైనను సాధ్యమగునె
దీనజనపాలనీపాద తీర్థమిమ్ము । కూ॥. 33

సీ. భుజగభూషణనిన్ను భూములిమ్మనలేదు ధనములిమ్మనిచాల దలపలేదు
ధాన్యమిమ్మనినిన్ను దలచి కొల్వగలేదు గజములనిమ్మని కదుపలేదు
భూచక్రమిమ్మని బుజ్జగించగలేదు బలమునిమ్మనిచాల బలుకలేదు
ఐశ్వర్యమునకు నే నాసించగాలేదు పెట్టిపోయగ బోరువెట్టలేదు

గీ. నేను కోరినదొక్కటే నిన్ను నిపుడు। మోక్షసాధనమిమ్మని మ్రొక్కుచుంటి
వేరె సాధన నాకేల వేదమూర్తి। కూ॥. 34

సీ. దీనుడవనినన్ను దిట్టిన నేమయ్యా నామందమతిజూచి నవ్వ నేమి
ఆలోచనములేక యాగ్రహించిన నేమి దుష్టుండనని నన్ను దూర నేమి
పెక్కుమాటలుబల్కి వెక్కిరించిన నేమి రాళ్ళురువ్వుచు వెంటరావదేమి
కుక్కదూకినయటు ధిక్కరించిన నేమి యెదురుగా వీధుల నేక నేమి

గీ. కొండవలె నుండగానీవు కోరెక్కలీయ। మానవులలెక్క నాకేల మదనవైరి
ధరను నీదాసులకు నేను దాసుడుండ। కూ॥. 35

సీ. స్థిరబుద్ధిచేనిన్ను సేవించెదేగాని ప్రజలందరును మెచ్చి పలుకగాదు
కర్మపావనతకై కరుణించుమనిగాని వంశస్థులను గొప్పవల్కగాదు
మోక్షమిచ్చుటకునై మ్రొక్కుచుంటినిగాని భోగభాగ్యములనే బొందగాదు
నిన్నుగొల్వగవిద్య నేర్చితినేగాని యార్జించుధనముపై నాశగాదు

గీ. ముక్తినిచ్చెదవంచు నేనూరియుచుంటి। లోకకీర్తికిగాదయ్యా లోకవేద్య
నమ్మివేడితి గావుము నాగభూష। కూ॥. 36

సీ. అర్థివానినిజూచి హాస్యమాడుటకంటె గోరె విషాన్నంబు గుడువ మేలు
ఆడుబోట్లైల విత్తమపహరించుటకంటె బడబానలంబునబడుట మేలు
పరభామినులబట్టి వలపుజేయుటకంటె వాసిగానూతిలో పడుట మేలు
చోరత్వమును చేసిసొమ్ముదీయుటకంటె నూరబిచ్చము నెత్తుచుంట మేలు.

గీ. నిన్నుదూషించి భక్తులనింద జేసి । కాలయమునకు జిక్కియాకటినమైన
బాధలేకుండ సేయగాభక్తిగాదె । కూ॥. 37

సీ. మల్లెపువ్వులదండ మార్జాలమునకేల కొల్లారిముత్యాలు కోతికేల
అంధునకత్యంతమైనయందంబేల ముగ్ధకురసికుని ముద్దులేల
మాధురీఫలములు మాచకమ్మకునేల తొత్తుకు బిరుదులు తోడుగనేల
పతిలేనిదానికి పసిడివస్తువులేల గొడ్డైపోతుకు మంచిగోడుగదేల

గీ. మనసునిలుకడలేనట్టి మానవునకు । నెంతచెప్పిన మోక్షంబునెనయగలదె
దాసజన పోషవెంకట దాసపోష । కూ॥. 38

సీ. పలుమారు పిలిచిన పలుకకుండుటనీకు కోపమా నామీద కోటితేజ
పలికిన నీవాసినలుగునోయని ద్రోసిమోమైన జూపవు మోదమొంద
కఠిన వాక్యములు నిన్నల్పించు మంటినాకాచిరక్షించుటే కారణంబు
మొగమాటమని నేను మొరపెట్టగాలేదు దాసపోషకునిగఁ దలచినాను

గీ. శరణుజొచ్చినవారికి సవినయముగ । వరములిచ్చుటధర్మంబు భద్రముగను
దాసజనపోష శ్రీకృష్ణ దాసపోష । కూ॥. 39

సీ. విద్యనేర్చిడిగణ్య విప్రవర్యుండైన భూచక్రమేలెడి భూపుడైన
చేరసారముసేయు చేరికోమటులైన పొలముదున్నెడిశూద్ర పూజ్యులైన
చాలచెప్పులుగుట్టు చండాలుడైనను గటికినెత్తురుత్రాగు కఠినుడైన
చాటసారులగొట్టి బ్రతికెడువాడైన ముండరండలగాంచు మూఢుడైన

గీ. నిన్నుమదినెంచిపూజించ నిశ్చయముగ । ముద్దుగులికెంగవానికి ముక్తినిచ్చెదు
దా. 40

సీ. పరమభక్తులనింద పాలుసేయుటకంటె మరణమొందుటచాల మంచిదగును
భిక్షుకులగువారి శిక్షసేయుటకంటె కాంతారసీమల కరుగ మేలు
దైవవిత్తమునెల్ల దస్కరించుటకంటె హీనునిగొల్చుట నింపుగల్గు
పొరుగిండ్లకత్తల పొందుజూచుటకంటె వాతబెట్టుక బాధ పడుట మేలు

గీ. బీదజనులకువన్నంబు బెట్టువారి । గేలిసేయుటకంటెను గిట్టమేలు
దా. 41

సీ. పార్వతీపతినన్ను పాలించవదియేమి తెలియజెప్పగదయ్య తేటపడగ
అర్ధనారీశ్వరుడందు పేరును బెట్టి హసియించితినో సామ్యు నడిగినాను
గంగ నే శిరమందు గణియించెనంటినో మోహినిగాంగిట మోసితంటో
అన్నపూర్ణనుభిక్ష మడిగితివంటినో నాగులమెడయందు నల్లితంటో

గీ. రుద్రభూమినివసించుచు భద్రుడంటో । ఏమితప్పున్న మన్నించి యెన్నదగదు
దా. 42

సీ. సంభ్రమంబునవిద్య సమకూర్పగావచ్చు సంసారములుచాల సాకవచ్చు
చక్కగా చుక్కల లెక్కపెట్టగవచ్చు నిలనవతారము లెత్తవచ్చు
బడబాగ్నికణముల భక్షింపగావచ్చు గణియింపగావచ్చు గాంచనంబు
పేరసారముచేసి బిరుదుపొందగవచ్చు సరివారిలో కీర్తి దొరయవచ్చు

గీ. ఎన్నియుక్తులనైనను బన్నవచ్చు । దేవనీదివ్య మహిమంబు దెలియదరమె
దా. 43

సీ. మాతయుం దండ్రియుం దమ్ములు నన్నలు బావమామలు మిత్ర బంధుకోటి
కోడండ్రు భార్యయుం గొడుకులు మరదండ్రు మెప్పుమాటలుజెప్పు గొప్పజనులు
ఉదరపోషణకు నీయుద్యోగములనిచ్చి రక్షించు రాజాధిరాజులైన
కాల్చికాలుడునన్ను కష్టపెట్టెడువేళ వచ్చెద రేవీరు వరములీయ

గీ. నమ్మనికలోకమాయల నందివాహ । తనువుశాశ్వతమంచునే దలపలేదు
దా. 44

సీ. గొప్పగా నేచాల తప్పుజేసితిగాని కీర్తివచ్చెనువృత్తి కీలు నెరుగ
కల్లలాడుచు నేను కయ్యమాడితిగాని యెన్నడుసత్యంబు నెఱుగనైతి
సత్కార్యములుపాడు సల్పనేర్చితిగాని సరవిగానుపకార సరణియెరుగ
పరులసొమ్ముల చాలపట్టనేర్చితిగాని చేతితోదానంబు చేసియెరుగ

గీ. పాపచిత్తుఁడ రుద్రుఁడా! పలుకఁరేల । బుద్ధిహీనునిగావుము బుజ్జగించి
దా. 45

సీ. సంసారమనియెడి సామంతమాయలో మునిగితేలుచునుండు మూర్ఖజనుడు
ప్రాణపోకడయందు పరమాత్మ యనకేల గణియించి చూచును దుర్జనుండు
యమదూతలునువచ్చి యార్చుచుండెడివేళ జెప్పనోరాడదు తప్పకుండ
వారకాంతలయిండ్ల వరసలాడినయట్టు లున్నదాయని దట్టి వెన్నుజరుచు

గీ. అట్టిసమయంబునందున నాదరించి । బాధమాన్పంగవచ్చెను భవుడవీవె
దా. 46

సీ. గొప్పవిద్యలవారు గోచిపాతకులైరి విద్యావిహీనులు విభవులయిరి
సత్యవాదులమాట జనవిరుద్ధంబాయె బొంకుబోందలమాట బుజ్జగించె
విధవలోభులయిండ్ల విత్తవృద్ధియుగల్గె ధనహీనులయుండ్రి దానఘనులు
సన్మూర్తులేచాల జన్మరోగులునైరి గట్టిగా దుష్టులు దిట్టలయిరి

గీ. అక్షయంబుగ నావంటి భిక్షుకులకు। దిక్కెవ్వరు నీవకా దేవదేవ
దా. 47

సీ. నందివాహననీదు నామమాధుర్యంబు శేషశాయికెరుక సిద్ధపురుష
పార్వతీపతినీదు బలపరాక్రమమెల్ల వాణీశునకెరుక వామదేవ
త్రిపురసంహారనీ దివ్యరూపముజూడ గంగకే యెరుకయా గరళకంఠ
దేవమూర్తీనీదు దివ్యభూషములుజూడ భూతకోటికెరుక భుజగభూష

గీ. వారి కెరుకగు నీకథల్ వాదమేల। నాకు దెలియంగ శక్యమే లోకపూజ్య
దా. 48

సీ. ఘటములో ప్రాణముల్ ఘనముగా వెళ్ళుచో నీమంత్రదాసుడై నిల్చునరుడు
కనురెప్పమాత్రాన కైలాసమునుజేరు ధన్యుడై చిక్రషు దండధరున
కోపాగ్నిని గెల్చు నీజగజ్జనముల పుణ్యమేమనవచ్చు భుజగభూష
ఘోరపాతకుడైన గూర్చుండినిముషంబు శివశివాయనిపిల్వ సిరులుగల్గు

గీ. దాసులను బ్రోవ నీవంటి ధన్యుడుండ । నేమికొరయయ్యా నాబోటి హీనునకును
దా. 49

సీ. మళయాళదేశంపు మంత్రజాలముజూపు నారాణిస్త్రీవచ్చె నారతీయ
కాశ్మీరదేశంపు కాంతలువచ్చిరి కాసులువరహాలు కట్టవిగాయ
బెజవాడనుండియు బేస్మిసానులువచ్చి బారులుదీరిరి పార్వతీశ
నర్సరాయనిపేట నాయికమణులిదే వచ్చిరికాంచుము మెచ్చుగాను

గీ. పడతులందరిఁ బ్రోవుము ఫాలనేత్ర । మంగళంబనిపాడిరి మదనవైరి
దా. 50

సీ. కీలకవత్సర కీర్తి యేమనివింటి సమరసన్నాహంబు చాలగలిగె
పోలీసువారును పోరుపెట్టుటజూచి ప్రజలెల్ల గోడని బాటపట్టె
తర్వాతరెడ్లును తామసంబునుజూపి పారిపోయెడువారిఁ బట్టిపట్టి
చేపట్లుపట్టియు చెరువుగట్టుననున్న పాకలుడేరాలు ప్రాతలెల్ల

గీ. కాల్చిపేల్చిరియేమందు కఠినముగను । అట్టికష్టము లేకుండ నాపవయ్య
దా. 51

సీ. శ్రీశైలశిఖరంబు సిద్ధిమేరువునైన తిరుపతిగట్టైన తిప్పలైన
కాశికాపురియైన కాళహస్తియునైన రామేశ్వరంబు శ్రీరంగమైన
వైకుంఠపురమైన వందనగట్టైన భద్రాద్రిగట్టైన భానుడైన
ఉదయాద్రిగట్టైన నోడలబారైన నస్తాద్రిగట్టైన హంసయైన

గీ. పుణ్యనదులును స్థలములు పూజ్యమూర్తి । సాటివచ్చునె నీమహాస్థలమునకును
దా. 52

సీ. సోగకన్నులవాడ సొగసైనశిఖవాడ మన్మథుపగవాడ /మైత్రివాడ
కౌగిటమోహిని కౌగిలించినవాడ కాశికాసత్పురి గాయువాడ
బిచ్చమెత్తినవాడ పేదలగనువాడ బొజ్జదేవునిజూచి మురియువాడ
సప్తలోకములేలు సంపదగలవాడ చందనఛాయల పొందువాడ

గీ. రజతగిరిమూర్తి భీకరరమ్యమూర్తి । శరణుబొబ్బలిన న్నేలు సాంబమూర్తి
దా. 53

సీ. దారిద్ర్యములుదీర్చు దైవంబవనినీకు దాసుండనైతిని తప్పకుండ
ముక్తినిచ్చెదుతండ్రి మూలరుద్రుడవంచు దలతుగామనమందు దాతవనుచు
పరగదోషములెల్ల పారదోలుదువంచు నేప్రొద్దుభజియింతు నిన్ను నేను
యమదండనంబెప్పుడైననుగాని నన్నంటకుండగ జేయు దనుచునిన్ను

గీ. వేడుచుంటినివినవయ్య విశ్వనాథ । విశ్వకర్తవునీవంచు వినుతిసేతు
దా. 54

సీ. వింతమాటలనిన్ను విజ్ఞప్తిగుచు నేను కనకమిమ్మనిచాల కదుపలేదు
కల్లమాటలనిన్ను నల్లినవ్వుదు నేను వాసినిమ్మనిచాల పలుకలేదు
లెక్కసేయగలేదు నిక్కంబుగా నేను ధాన్యమిమ్మనిచాల దలపలేదు
పెక్కుపలుకులనిన్ను నొక్కిపలుకుచు నేను భోగమిమ్మనిచాల బొగడలేదు

గీ. నేనుకోరిన దొక్కటి నిన్నుభేష। జముగనెంచక ముక్తిని సరగనిమ్ము
దా.

సీ. కనకాద్రితోసరి కనకముండిననేమి ధాన్యంబు కొట్టుల దాచనేమి
సకలవిద్యలు నేర్చి సభలజూపిననేమి యుక్తిశక్తులుగల్గి యుండనేమి
మధురంపువాక్యముల్ మాయపన్నిననేమి సత్కార్యముల్చాలసలుపనేమి
రణరంగవిజయంబు రాణించగానేమి యున్నటిలోకాన్ని మురియనేమి

గీ. హరహరాయంచు నీసేవ హాయిలేని। దుష్టమానవనిష్టలు కష్టములకె
దా. 55

సీ. పాపాత్ములు నన్ను పారద్రోలిన నేమి దుష్టాత్ములునన్ను దూరనేమి
ధాన్యవంతులు నన్ను దల్పకుండిన నేమి గోచిబాపలు నన్ను గొట్టనేమి
ద్యూతిసక్తులునన్ను జూచి తిట్టిన నేమి వన్నెకాండ్రునునన్ను వదరనేమి
త్రాగుబోతులు నన్ను తగిలిదు్రించిన నేమి బలశాలిననువచ్చి పట్టనేమి

గీ. పైనజెప్పినవారిని బారద్రోలి। మోక్షమిచ్చెడితండ్రివి మునివినుతుఁడ 57
దా.

సీ. కల్లలాడినవారి గనరాదు వినరాదు చోరులతోగూడ జొరగరాదు
కవిదూషకుల నెప్డు కనరాదు వినరాదు పరిహాసకులచెంత బాడరాదు
కలుషవాదులగండ్ల గనరాదువినరాదు మోసగాండ్రనుగూడి మురియరాదు
కార్యభంగులనెల్ల గనరాదువినరాదు వాదభేదులమైత్రి బరగరాదు

గీ. విటుల సహవాస మెన్నడు వెతుకరాదు। వారువీరనియెంచగ బాడియగునె
దా. 58

సీ. కఠినమా నామీద గన్నతండ్రి నీకు నేమీయగలవాడ నేమిలేదు
కోపమా నామీద కోర్కెలిచ్చెడుతండ్రి యేమీయగలవాడ నేమిలేదు
పంతమా నామీద పరమపావన తండ్రి యేమీయగలవాడ నేమిలేదు
పాంపమానాయందు పాలించు నాతండ్రి యేమీయగలవాడ నేమిలేదు

గీ. కలిమి లేములు లేకున్న కరుణగల్గి। మోక్షమొకటి గోరితి మోదమంది
దా. 59

సీ. నన్ను బ్రోచెదవంచు నమ్మికొల్చితిగాని పిన్నపెద్దలు మెచ్చి పిలువగాదు
మోక్షమిచ్చెదవంచు బూజజేసితిగాని గొప్పగా సభలందు గొల్వగాదు
నిన్నుజూడగగోరి సన్నుతించితిగాని కాంతలఁగౌఁగిఁట గలయగాదు
భక్తపాలుడవందు బ్రతిమాలితినిగాని భూమిలో జనులెల్ల బొగడగాదు

గీ. ఎన్ని చెప్పిన నమ్మ ఏం కేమనందు। నెటుల నినుజూతు నేమందు నేమియెరుగ
దా. 60

సీ. పార్వతీపతినాకు పాపసంఘములను పారదోలుమటంచుఁ బలుకుచుంటి
గంగాధరానాదు కామాదులనుబాపి పరగగావుమటంచు బలుకుచుంటి
నెలదాలుపానాదు నెపములన్నియుబాపి నీసమక్షమునందు నిల్పుమంటి
విసపుమేతరినాదు వికలభావముబాపి రక్షించుటకు నేను రమ్మనంటి

గీ. వేరెయేమైన నిమ్మని వేడలేదు । వేగవరమీయుమని నేను వేడినాడ
దా. 61

సీ. మంచివారనిజూచి మాట్లాడగావలె దోషకారులజూచి తొలగవలయు
సత్క్రియపొందునే సాధింపగావలె దుష్కార్యములకెల్ల దొలగవలయు
సజ్జనవిహితంబు సల్పగాఁజనవలె కల్లమాటలకెల్ల కరుగవలను
హరకధవినుటకు నాసించగావలె పరులసొమ్మునకాశ పడగరాదు

గీ. సర్వకాలంబులందును సముచితముగ । నీదుసేవకుపాత్రులై నిల్వవలయు
దా. 62

సీ. అతిబీదలనుచాల నాదరించితివని యాశచేవేడితి నాదరించు
వరముకోరినవారి వరములిచ్చితివని చేమోడ్చిమ్రొక్కితి చేదుకొనుము
తెలివిహీనులకెల్ల తెలివినిచ్చితివని బూజచేసితిగాని బుజ్జగించు
గ్రుడ్డికుంటులకెల్ల గుర్తుచూపితివని నిన్నుగొల్చితినయ్య నన్నునేలు

గీ. విశ్వరూపముజూపుము విశదముగను సందియమునొందకయ్యయో సాంబనీవు
దా. 63

సీ. శ్రీకారమగులోక నాకారమగునీకు నీసాటిదైవంబు నెమకగలమె
శ్రీకారమగుధరా సింహపీఠమునీకు నీసాటిదైవంబు నెమకగలమె
శ్రీకారమగుమిన్ను చక్కయెప్లీనీకు నీసాటిదైవంబు నెమకగలమె
శ్రీకారమగుగంగ శిఖియొందునిడెనీకు నీసాటిదైవంబు నెమకగలమె

గీ. ఔరనీమహత్వం బెన్నవలవియగునె। వాసవస్తుతకైలాస వాసరాయ
దా. 64

సీ. వ్యాపారములు కోటిరైయైనఁజేయఁగవచ్చు పీతిహోత్రునిమ్రింగి వేయవచ్చు
యమునిదండనయైన నచ్చుగాపడవచ్చు నవతారములనెన్నొ యరయవచ్చు
కష్టించి సంపదకలుగ జేయగవచ్చు సమనసన్నాహంబు సలుపవచ్చు
మున్నీటిలో మున్గిముత్యముద్దేవచ్చు కాంతార సీమలగాంచవచ్చు.

గీ. సరససంసార కూపంబుసొదరాదు । వరముదయసేసి కడతేర్చువందనంబు
దా. 65

సీ. ఆనందముగనిన్ను హరహరాయనుచును నోటబలికినవారి నోముఫలము
సిరులుగులుకఁగనిన్ను శివశివాయనుచును నోటబలికినవారి నోముఫలము
శంకయించుకలేక శంకరాయనుచును నోటబలికినవారి నోముఫలము
విశ్వమందున నిన్ను విశ్వేశయనుచును నోటబలికినవారి నోముఫలము.

గీ. చెప్పశక్యంబెయో సాంబతప్పకుండ । ముక్తిగల్గకయుండు నేముద్దుగులుకఁ
దా. 66

సీ. నాపాపములుబాపి నన్నురక్షింపవే నీసేవకుండను నిక్కముగను
నాకష్టములుబాప నన్నురక్షింపవే నీసేవకుండను నిక్కముగను
నాజన్మకడతేర్చి నన్నురక్షించవే నీసేవకుండను నిక్కముగను.
నాదీనతనుబాపి నన్నురక్షింపవే నీసేవకుండను నిక్కముగను

గీ. నాదుమొరనాలకించియు నన్నునేలు । దిక్కునీవనినమ్మితి ధీరచరిత
దా. 67

సీ. నీకీర్తినేనాకు నిరతాన్నదానంబు నితరకీర్తనలయందిచ్చలేదు
నీపూజలేనాకు నిత్యకళ్యాణమా నితరపూజలలోన నిచ్చలేదు
నీమంత్రమేనాకు నిష్టదేవతగాని యితరమంత్రములయందిచ్చలేదు
నీపాదములెనాకు నేత్రసంతోషమా నితరపాదములయందిచ్చలేదు

గీ. ఆసగొల్చితినిన్నునే నాదిదేవ । మోక్షమీవలెనాతండ్రి మ్రొక్కుచుంటి
దా.

సీ. మారేడుపత్రితో మంచిగంధముతోడ పూజజేసిరినిన్ను పుణ్యులంత
రుద్రాక్షమాలతో రూఢిగాజపియించి ముక్తిజెందిరిమునిముచ్చులెల్ల
లింగార్చనల్ సల్పి గంగలోమున్గియు కడతేరునాసిద్ధ గణములెల్ల
ముక్కంటివనినిన్ను ముద్దుగాధ్యానించి ధీరులైసాధులు దేజరిల్లె

గీ. నేనునినునమ్మిగొల్చియు నేర్తువిద్య । సర్వకార్యములెల్లను సాగజూపు
దా. 69

సీ. ననుగావునిజమీవు పెనుబాములనుచాల మెడయందుఁల్లిన మేటివీవె
ననుబ్రోవునిజమీవె నెనరాలుపులితోలు ధరియించునట్టి ధీవరుఁడవీవె
ననునేలునిజమీవు మునిముచ్చుహృదయాన నుండిరక్షించు నీశుండవీవె
ననుగావనిజమీవు ఘనభూతములనెల్ల పాలించనాలించ ప్రభుడవీవె

గీ. సాధురక్షణనిరతంబు సలుపుదీవె । జనుఁరంజింపగాజేయు సామివీవె
దా. 70

సీ. గరళంబుజూతమా కంఠంబునందుండు శిరమందుజూతమా సిద్ధిగంగ
భుజగముల్ జూతమా పాలుపుగామెడనుండు కరమందుజూతమా కనకశైల
మర్ధాంగిజూతమా యాపార్వతీదేవి సౌధంబుజూతమా సైరతిప్ప
మనమందుజూతమా మంచిపలుకులుమించు వరమందుజూతమా పటిమగల్గు

గీ. నారయోదేవనీసాటి నబ్బుప్రభువు । గలడెనేలోకమందైన గాలకంఠ
దా. 71

సీ. సూర్యుండుకిరణంబు సొగసుదీరినరీతి శశికాంతిలోనల్పు ఛాయరీతి
లవణంబుకారంబు లయముగాయనరీతి మేఘంబులోగల్గు మెరుపురీతి
బోనంబుపాత్రంబు మునిగియుండినరీతి పాముకువిభంబు బరగురీతి
నేత్రంబుసూక్ష్మంబు నిమిడియుండినరీతి కోకిలగాత్రంబు గూయురీతి

గీ. నాదునాత్మను నీయాత్మ నల్లియొకటి । జేసిభేదమేమియు లేక జిక్కియుంటి
దా. 72

సీ. పురుగులోపట్టును పుంజు బారినరీతి మేనిలో నెత్తురు మెలగురీతి
చుక్కలోపలకాంతి శోభజూపినరీతి కడలిలో ముత్యముల్ కలుగురీతి
రాతిలో నూదంటురాయి బుట్టినరీతి క్షీరంబులో వెన్న చిక్కురీతి
మల్లెలో తావులు మొల్లమయ్యెడురీతి విషమాగ్ని ప్రాణంబు పీల్చురీతి

గీ. ఆత్మనమ్ముతి నేబరమాత్మగాను। బుజ్జగించుదు గావవే భుజగభూష 73
దా.

సీ. భూమండలంబున భూపాలనముసేయు రాజాధిరాజులరాజవీవె
నక్షత్రపదమును రక్షించనిల్చిన మహనీయగుణ చంద్రమౌళివీవె
సురలోకమును నేలు సురనాయకుని నేలు సుతలోకపదపావ నుడవునీవె
యమలోకమునపాప మాలించిదూలించు న్యాయదక్షతబూను యముడవీవె

గీ. కానలందుననివసించు ఘనమృగంబు । లంకుసింహరాజువునీవ హర! గిరీశ! 74
దా.

సీ. భక్తులుదీక్షచే ముక్తికోసముగొల్వ మోక్షమిచ్చితివయ్య ముద్దుగులుక
ధర్మాత్ములెల్లరు ధనములివ్వగగొల్వ విత్తమిచ్చితివయ్య వేడ్కగులుక
విద్యార్థులెల్లరు విద్యనివ్వగగొల్వ వేదమిచ్చితివయ్య వేడ్కగులుక
బలవిహీనులు నిన్ను బలమునివ్వగగొల్వ శస్త్రమిచ్చితివయ్య శత్రుగెల్వ

గీ. యెవరికేయిష్టమున్నదో యిచ్చికరుణ । బ్రోచినావని నేనిన్ను బొగడినాను 75
దా.

సీ. ఎన్ని నోములనోచి నిన్ను గానగలేక సంసారములమున్గి చచ్చువారు
ఎన్ని తపములొంది నిన్ను గానగలేక మతిచెడి పిచ్చెత్తి మారువారు
ఎన్ని యుక్తులోపన్ని నిన్ను గానగలేక నరకకూపంబులో నానువారు
ఎన్ని వేషంబుల నిన్ను గానగలేక కులహీనతను జెందికూలువారు.

గీ. నిక్కమైనట్టి యాత్మవునీవయనుచు । నమ్మికొల్చిన మనుజుండు నెమ్మిగాంచు 76
దా.

సీ. వీతిహోత్రుండైన విశదంబుగానిన్ను నెన్నంగతరమానె కన్నతండ్రి
శారదాపతియైన చక్రిగా నినుజెప్పి యెన్నంగతరమానె కన్నతండ్రి
కరినిగాచినవాఁడు కమలనాభుండైన యెన్నంగతరమానె కన్నతండ్రి
పాపాత్ములనుబట్టి బంధించుయముఁడైన యెన్నంగతరమానె కన్నతండ్రి.

గీ. గాననాబోటివినుతులు గణుతిసేయ । నెంతవారయ్య కోటయ్య యేలుమయ్య
దా. 77

సీ. మాయసంసారంబు మాయభోగంబులు విడనాడసుజ్ఞాన విద్యనిమ్ము
దారపుత్రాదుల ధనధాన్యములభ్రాంతి విడనాడసుజ్ఞాన విద్యనిమ్ము
వారకాంతలయందు వలపుగులుకులునెల్ల విడనాడసుజ్ఞాన విద్యనిమ్ము
కల్లమాటలనెల్ల నల్లుయుక్తులునెల్ల విడనాడసుజ్ఞాన విద్యనిమ్ము

గీ. తనువుశాశ్వతమంచునే దలపలేదు । నేనుకోరినదొక్కటే నీలకంఠ
దా. 78

సీ. పుష్పంబుచేనిన్ను పూజసేయగలేదు నాయాత్మలోనిన్ను నమ్మినాను
గంధంబునీకిచ్చి గణుతిసేయగలేదు నాయాత్మలోనిన్ను నమ్మినాను
విత్తంబునీకిచ్చి వినుతిసేయగలేదు నాయాత్మలోనిన్ను నమ్మినాను
ధాన్యమిచ్చియునీకు దయజూడమనలేదు నాయాత్మలోనిన్ను నమ్మినాను

గీ. ఇయ్యదలచిననీకేమి యియ్యగలను । ధ్యానమియ్యగనొక్కటే దలచినాను
దా. 79

సీ. పర్వతగుహలందు పవ్వళించిననేమి బూడిదెతనువందు బూయనేమి
సకలయాత్రలకేగి స్నానమాడిననేమి పట్టువస్త్రములెన్ని గట్టనేమి
నిష్టగాగుట్టలు పట్టిపోయిననేమి మయలంచుతొలగిన మడిగనేమి
సర్వశాస్త్రంబులు సాధింపగానేమి గుట్టుగాదనయింట గొనగనేమి

గీ. నిన్నుదెల్పెడిసుజ్ఞాననిర్మలంబు । కనినవారికిముక్తియు గలుగుటరుదె 80

సీ. సూర్యబింబముకన్న సుందరాంగులకన్న మల్లెపువ్వులకన్న మాయకన్న
చంద్రబింబముకన్న శతపత్రములకన్న చక్కనిచుక్కల జక్కికన్న
కానసీమలకన్న కమలసంభవుకన్న మున్నీటిరత్నంపు మూటకన్న
వైకుంఠపురికన్న వందనగిరికన్న పల్నాటిసీమల పాటికన్న

గీ. నీవు నివసించుగిరి మేటి నిక్కమనుచు । జనులు గొనియాడుచున్నారు సరగనిన్ను
దా. 81

సీ. మల్లెవాసనసొంపు మంచిగంధము పెంపు మధుజూచిభ్రమజెందు మనుజుడొకడు
కన్నెపాత్రియపుసొంపు గాంచనంబును పెంపు మదనతూపులగోరు మనుజుడొకడు
కొత్తవస్త్రముసొంపు కోరమీసము పెంపు మదనకేళిని గోరు మనుజుడొకడు
పద్మపుష్పపుసొంపు పాలమీగడపెంపు మాయలోపలజిక్కు మనుజుడొకడు

గీ. కలియుగంబున భ్రమజెంది కఠినబాధ । బొందువారిని రక్షించు బుజ్జగించు
దా. 82

సీ. పరశురాములకైన పశులకాపరికైన వర్ణించినినుజెప్ప వారితరమె
దశరథాత్మజుడైన దానకర్ణుండైన వర్ణించినినుజెప్ప వారితరమె
ఆంజనేయుండైన నాదిశేషుండైన వర్ణించినినుజెప్ప వారితరమె
కమలసంభవుడైన కమలమిత్రుండైన వర్ణించినినుజెప్ప వారితరమె

గీ. ఎందుజూచిననీరూప మెనసియుండు । జెప్పుటకు శక్యమగునయ్య దప్పకుండ
దా. 83

సీ. అక్షయంబుగనన్ను రక్షింతువనినన్ను దీక్షచేమ్రొక్కితి దివ్యచరిత
పాలింతువనినన్ను పలుమారునినుబిల్చి దీక్షచేమ్రొక్కితి దివ్యచరిత
మోక్షంబులోనన్ను ముంచెదవనినిన్ను దీక్షచేమ్రొక్కితి దివ్యచరిత
చిదూప్రిపులోనన్ను చిక్కచేయగనిన్ను దీక్షచేమ్రొక్కితి దివ్యచరిత

గీ. భారమియ్యదియనినేను బలుకుచుంటి । కోపమొందకరక్షించు కోటితేజ
దా. 84

సీ. భక్తిచేనినువేడి పరమార్థమునుబొంది యజ్ఞానమనుభ్రాంతి యంటనీయ
సుజ్ఞాననినువేడి సోహంబునేబొంది యజ్ఞానమనుభ్రాంతి నంటనీయ
ప్రజ్ఞానినినువేడి పరమాత్మనేబొంది యజ్ఞానమనుభ్రాంతి నంటనీయ
సొంపుగానినువేడి యింపుగానినుగాంచి యజ్ఞానమనుభ్రాంతి నంటనీయ

గీ. చంకదుష్టుల కింకరుల్ సాగనంపి । దండిగనువెండికొండకు దరలివత్తు
దా. 85

సీ. సంగరంబుననిన్ను సాధించుదామంటె విశ్వచ్ఛుడనుగాను విల్లుబట్ట
శిరమందు పువ్వుగా చిక్కియుందామంటె నెలపాపగానునునే నెంచిజూడ
ముద్దుపలుకులుపలికి మంచితేల్చెదనంటె బొజ్జదేవుడగాను బుజ్జగించ
భిక్షబెట్టగనిన్ను బిల్చెదనుకొంటె నన్నపూర్ణాదేవి నైనగాను

గీ. నేనునీపాద భక్తుండ నేలుమయ్య । కోపమేటికి నాయందు కోటితేజ
దా. 86

సీ. వేదపాఠకనింద వేడుకగలవారు శాస్త్రనీతులునింద సలుపువారు
సత్యవంతులనింద సభలజేసెడువారు భాగవతపునింద బరమువారు
సత్కథనిందలు చాలసల్పెడువారు కులములనిందించి కూలువారు
జాతిభేదములేక జడతనొందెడువారు చెడుబుద్ధులనుజెప్పి చెరచువారు

గీ. ఎన్నిజన్మలనినుగాంచి యెన్నగలరె । యిందునకుసందియంబేల నింద్రవినుత
దా. 87

సీ. మంచివారినిజూచి మాయపుచ్చెడివారు తెలివిహీనులజూచి తిట్టువారు
సత్కార్యములుజూచి సాగనీయనివారు కుంటివారినిజూచి కులుకువారు
పరులభాగ్యనుజూచి పలుకనేరనివారు సాక్కువారినిజూచి నిక్కువారు
ఒకరివిద్యనుజూచి యీర్ష్యజాలనివారు త్రాముడివిద్యనుజూచి దలచువారు

గీ. కలియుగంబుననీలాటి కల్మషులును । పుట్టినిందించుచుండిరి బుద్ధిమతుల
దా. 88

సీ. తాను జెప్పినవన్ని తర్కశాస్త్రములంచు పరుల నిందించెడి పాపియొకఁడు
తాను జెప్పినవృత్తి తగునని జెప్పుచు పరులనిందించెడి పాపియొకఁడు
తనవారికన్నను తాను గొప్పనియెంచి పరుల నిందించెడి పాపియొకడు
తనయూరివారిలో తాను గొప్పనిపొంగు పరుల నిందించెడి పాపియొకడు

గీ. ఎన్నడైనను నీసేవ నించుకైన। సేయనినరుడు చచ్చిన సేగిలేదు
దా. 89

సీ. భానుని ధాకకు బడవచ్చునేగాని సంసారమనుబాధ సాదరాదు
బడబాగ్ని కణముల భక్షింపగావచ్చు సంసారమనుబాధ సాదరాదు
మున్నీటిలోనైన మునిగితేలగవచ్చు సంసారమనుబాధ సాదరాదు
ఇనసూను గదియించి యెదురుపోరగవచ్చు సంసారమనుబాధ సాదరాదు

గీ. మాయసంసారమనియెడు మరుగువదలి। జోలబాడిననీరూపు జూపుమయ్య
దా. 90

సీ. కంటిలోపాపను కనిపెట్టగావచ్చు నీటిలో ముత్యముల్ నెమకవచ్చు
పులిపాలనైనను పోరిగైకొనవచ్చు నక్షత్రములనైన నందవచ్చు
పిన్న పెద్దలనైన వెరపింపగావచ్చు యంత్రశాలలు చాల నల్లవచ్చు
సభికుల మెప్పించి సంపదగొనవచ్చు చిత్రలేఖనముల జేయవచ్చు

గీ. నిన్ను జూచుటకష్టంబు నిక్కముగను। సరసగుణసాంద్ర సారససాంబచంద్ర
దా. 91

సీ. తనయాలితప్పులు తల్పకుఁ డెడివారు తల్లిదండ్రులతప్పు దరచువారు
లోకులతప్పులు లోతుదీసెడువారు తనతప్పుపొగడుచు దలచువారు
తమగొప్పనెంచి తైతక్కలాడెడువారు దుష్టరండల నిండ్లదూరువారు
కూలిముండలసొమ్ము కొట్టిలోచెడివారు తడవుసేయకగొంతు తరగువారు

గీ. దుష్టజనులను చెండాడి యిష్టముగను। నీదుభక్తుల రక్షించు నింద్రతుల్య
దా. 92

సీ. రక్షించుభక్తుల శిక్షించుదుష్టుల పోషించుసాధుల పొందుపరచి
పాలించురాజుల గాలించుచోరుల పాలించుప్రజలను పాటిగాను
సృష్టించుజగముల నిష్టంబుదీర్చుము కష్టముల్ దీర్చుము కాలకంఠు
జ్ఞానంబు పుట్టించు యోగంబుపట్టించు న్యాయంబుపురికొల్పు నందమొదవ

గీ. సర్వదేశంబులందున సర్వజనుల । చిత్తములునెల్ల రంజిల్ల విత్తమిమ్ము
దా. 93

సీ. విగ్రహారాధనల్ వినరాదటనువారు దేవతాభేదముల్ దెల్పువారు
వేదశాస్త్రములన్ని వేషకలనువారు నీతులనిందించి నీల్గువారు
కల్లలునిజమని కయ్యమాడెడివారు కల్లనిందలు కొన్నికల్పువారు
పరులసొమ్మును దీయపట్టుపట్టెడువారు తాకట్టుమాటలు తెల్పువారు.

గీ. కలియుగంబున పెక్కుల్లూకల్మషులను । శిక్షజేయుచుసాధుల సేమమరయు
దా. 94

సీ. కనకంబుకోసమై కల్లలాడుటకంటె బండకట్టుకనూతబడుట మేలు
కనకంబుకోసమై కన్నమేయుటకంటె నూరబిచ్చమునెత్తియుండ మేలు
కనకంబుకోసమై కయ్యమాడుటకంటె కాటిలోకఱ్ఱగాకాల మేలు
కనకంబుకోసమై కష్టమొందుటకంటె సన్యాసియైజడల్ సల్ప మేలు.

గీ. కనకమునకేల యీలాటికష్టపడుట । కనకమనదగు నీరూపుకంటెలేది
దా. 95

సీ. ముద్దుగానాకును ముక్తినిత్తువటంచు నోముగానిన్ను నేనోచుచుంటి
బలముగానాకును వరములిత్తువటంచు నోముగానిన్ను నేనోచుచుంటి
సరసగానాకును సంపదిత్తువటంచు నోముగానిన్ను నేనోచుచుంటి
ఘనతగానాకును గనకమిత్తువటంచు నోముగా నిన్ను నేనోచుచుంటి.

గీ. నెపుడుకరుణింతువోకదా యీశనన్ను । నిన్నువేడితినమ్మము నికరముగను.
దా. 96

సీ. తీర్థయాత్రలు నేను తిరుగజాలఁగ లేను నిష్టగా మనసును నిల్ప లేను
ఉపవాసములు జేసి యుండజాలఁగ లేను నిష్టగా నీమముల్ నిల్ప లేను
వనవాసములు జేసి వరము గోరగ లేను కక్షచే నిన్ను బో కదప లేను
తియ్య మాటలు నీకు నయ్య చెప్పగ లేను దండిగా గుహలలో దాగ లేను

గీ. నాకు లోనైనదొక్కటే యాత్మయందు। ధ్యానమును జేసి నినుగందు ధన్యచరిత
దా. 97

సీ. నిగమగోచర నన్ను నీసన్నిధికి జేర్చి జ్యోతిరూపుని గండ్ల జూపుమయ్య
నిర్వికారుడ నన్ను నీసన్నిధికి జేర్చి విశ్వరూపుని కండ్ల బెట్టుమయ్య
నేత్రరూపుడ నన్ను నీసన్నిధికి జేర్చి పరిపూర్ణమును గండ్ల బరపుమయ్య
దాసపోషక నన్ను నీసన్నిధికి జేర్చి కోటితేజాని కండ్ల కూరుమయ్య

గీ. వేదవేదాంత దేవేశ వేడ్కతోడ। కోర్కెలీడేర రక్షించు కోపమేల
దా. 98

సీ. కక్షగా నీమీద కాలుదువ్వగ లేదు పోషించుమని నిన్ను పొగడ నేల
సమరంబునకు నిన్ను సాగిరమ్మన లేదు ధాన్యమిమ్మని నిన్ను దల్ప లేదు
పొట్టకూడిమ్మని పోరు పెట్టగ లేదు బలమునిమ్మని నిన్ను బలుక లేదు
పౌరుషమిమ్మని బతిమాలగా లేదు మేడలిమ్మని నేను మిడుక లేదు

గీ. నేను కోరినదొక్కటే నేత్రరూప। ముక్తిమార్గంబు జూపుటే ముద్దుగులుక
దా. 99

సీ. భక్తిగా శతకంబు బఠనజేసినవారి పాపముల్ బాపుము భక్తపోష
నీతిగా శతకంబు నిష్టతో వినువారి రోగముల్ బాపుము రూఢిగాను
పాటిగా శతకంబు పారజూచినవారి పుణ్యంబు పెంపొందు పుణ్యచరిత
ఎలమితో శతకంబు నెంచిపొగడువారి ధనలక్ష్మి యేమందు దైవరాయ

గీ. శతకమందున దప్పులు దప్పకుండ। దిద్దిరక్షించుకోటయ్య ధీరరాయ
దా. 100

సీ. శతకంబుదూషించు శతులిలజెండాడు తప్పులెన్నెడివారి తరగవలయు
అవ్వీలే వివిలేవ యనువారినెల్లను గొరతనుదిగవేసి గొంతుగోయు
హాస్యవాక్కులఁ గొన్ని యల్లినవ్వినవారి మేనుచీల్చియు జెండబూనవలయు
వంచింపనూహించి పట్టుబట్టినవారి బిరుదుగావారిని బిసకవలయు

గీ. ధరను జనులెల్ల నిందించ దైవరాయ। మొక్కఁబోవునె నాథ క్తి మోహ నాంగ
దా. 100

సీ. శ్రీపార్వతీపతీ సిద్ధిమంగళమయ్యా మన్మధాంతక నీకుమంగళంబు
శ్రీగంగశిఖవాడ సిద్ధిమంగళమయ్యా మౌళిధృతశశాంక మంగళంబు
భక్తులపోషించు భగణామంగళమయ్యా మంగప్రిద నీకు మంగళంబు
మూడుకన్నులతండ్రి ముద్దుమంగళమయ్యా లింగజంగమరూప మంగళంబు

గీ. మహితవరదాత నాతండ్రి మగళంబు। అంగజాంగనాపోషక మంగళంబు
దాసజనపోష శ్రీకృష్ణ దాసపోష। కూర్రికిపుభంగ యెలమంద కోటిలింగ. 101

శ్రీ కో టి లిం గ శ త క ము

సంపూర్ణము.

చందాదారులు.

1 జిల్లెళ్ళమూడి తిరుపతయ్యగారు.
2 మానేపల్లి అప్పలస్వామిగారు.
3 కొమ్మన వెంకటసుబ్బయ్యగారు.
4 వెలమాటి రామదాసుగారు.
5 వెలమాటి అచ్యుతరామయ్యగారు.
6 వడ్లపట్ల రెడ్డెయ్యగారు.
7 కాజా సన్యాసిలింగంగారు.
8 తవ్వా రత్నంగారు.
9 వల్లభనేని గంగయ్యగారు.
10 వడ్లపట్ల పరమయ్యగారు.
11 కాజా చిదంబరముగారు.
12 అత్యం వెంకటప్పయ్యగారు.
13 కొల్లిపర మంగయ్యగారు.
14 కొల్లూరి మీనయ్యగారు.
15 వడ్లపట్ల వెంకటరత్నముగారు.
16 మొటపర్తి బావన్నగారు.
17 కొల్లిపర వెంకయ్యగారు.
18 మొటపర్తి అచ్చయ్యగారు.
19 మొటపర్తి వీరయ్యగారు.

20 వెలమాటి జన్నయ్యగారు.

21 వెలమాటి వెంకయ్యగారు.

22 వెలమాటి తిరుపతయ్యగారు.

23 వెలమాటి సోమయ్యగారు.

24 అత్త్యం మంగయ్యగారు.